మనం
కడప | అన్నమయ్య





# ప్రజల సమస్యల పరిష్కారం కోసమై ప్రజా దర్బార్ కార్యక్రమం

**ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ & కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి**


**ప్రజల సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా తీసుకెళుతున్న ముక్కా రూపానంద రెడ్డి**

రైల్వే కోడూరు,మే 01, మనం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని రాఘవ రాజుపురం వద్ద ఉన్న టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ & కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి భారీ సంఖ్యలో రావడం జరిగింది. విచ్చేసిన ప్రజలంతా తమ సమస్యలను అర్జీల రూపంలో ముక్కా రూపానందరెడ్డికి అందించి వారి సమస్యలను విన్నవించుకోవడం జరిగింది. ముఖ్యంగా రెవిన్యూ, ఇరిగేషన్ ఇతర శాఖల కు సంబంధించి సమస్యలు రావడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు శ్రీ ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా నేడు ప్రపంచవ్యాప్త కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ప్రతి ఒక్కరికి మేడే శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల కోసం అనునిత్యం అందుబాటులో ఉంటుందని అందులో భాగంగానే ప్రతి శుక్రవారం మన పార్టీ ఆఫీసులో ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం




జరుగుతుందని ఈ కార్యక్రమానికి తమ సమస్యలను విన్నవించుకోవడానికి ప్రజలు రావడం వారి సమస్యలను విని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు తెలపడం జరిగిందని తెలుపుతూ నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను నాకు ప్రత్యక్షంగా గాని లేనిపక్షంలో ప్రజాదర్బార్ ద్వారా తెలియపరచవచ్చని ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ మీకు సేవ చేసుకుంటానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న యల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట మనం న్యూస్ మే 1: కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని భువనగిరిపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా, రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ యల్లటూరు శ్రీనివాస రాజు నేడు స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక జనసేన శ్రేణులు కలిసి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక గ్రామ ప్రజలు, జనసేన పార్టీ శ్రేణులు మరియు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు





రాజంపేట మనంన్యూస్ మే 1: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు రాజంపేట మండలం,పెద్దకారం పల్లె / రాజంపేట పట్టణం ఈడిగ పాలెం నందు పర్యటిస్తూ "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ " పంపిణీ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది/ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల నిమిత్తం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, అభి



వృద్ధి పనులను ప్రజలకు జగన్ మోహన్ రాజు వివరించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని చమర్తి తెలియజేశారు. అంతకుముందు పలువురు లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని స్వయంగా చమర్తి జగన్ మోహన్ రాజు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రతి నెల ఇలా పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు / సచివాలయ సిబ్బంది/పలువురు పార్టీ ముఖ్య నాయకులు / పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


# పసుపులేటి వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి మనంన్యూస్ మే1: రాయచోటి నియోజకవర్గం గాలివీడు పట్టణం రవీంద్రనగర్ లో పసుపులేటి రామాంజులు గారి నూతన గృహప్రవేశ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒ టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని ఆశీస్సులతో ఈ గృహం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సమృద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పసుపులేటి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వైభవంగా ఒంటిమిట్ట కోదండ రామయ్య పౌర్ణమి కళ్యాణం

ఒంటిమిట్ట మే01(మనం న్యూస్) : ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో కోదండ రాముని కళ్యాణం ఆగమశాస్త్రం ప్రకారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు ఆలయంలోని రంగ మండపంలో వేదిక ఏర్పాటు చేసి, సీతారాముల ఉత్సవమూర్తులను వేరువేరుగా కొలువుదీర్చారు. అనంతరం సీతా రాములను సుగంధ ద్రవ్యాలతో పాలు, పెరుగు, తేనె, నెయ్యి,కొబ్బరినీళ్ళతో అభిషేకం నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాలను ధరింపజేసి, తులసి గజమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు కోదండరామ స్వామికి వైభవంగా పౌర్ణమి కళ్యాణం నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రాములోరి కళ్యాణాన్ని భక్తులు తిలకించారు.



# ప్రొద్దుటూరులో శివాలయ బ్రహ్మోత్సవంలో రథోత్సవం

ప్రొద్దుటూరు మే 01 మనం న్యూస్: ప్రొద్దుటూరు పట్టణం లో సాక్షాత్తు అగస్త్య మహామునిచే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ఈఓ కె.వి. రమణ, ఆలయ పాలకమండలి చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం గంగా రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారికి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ మూల విరాట్టులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఉదయం 9:00 గంటల నుంచి ఆలయ ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి, ధర్మకర్తల మండలి ఉభయదారులుగా ప్రత్యేకంగా అలంకరించిన రథం పై గంగా రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి, ది ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, యువ టిడిపి నాయకులు, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు రసూల్ గౌస్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఈ రథోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.





## రేపటి తరాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదే

రాయచోటి మనంన్యూస్ మే 1: రాయచోటి పట్టణంలోని అర్చన కాలేజీలో కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి "జ్ఞానజ్యోతి" 6 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మహిళ శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి రోహిణి కడప జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి రోహిణి మాట్లాడుతూ, అంగన్వాడీలలోని చిన్నారులలో 3 నుండి 6 సంవత్సరాల వయస్సులో మెదడు అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతుందని తెలిపారు. అందువల్ల చిన్నారుల్లో మంచి అలవాట్లు, విలువలు పెంపొందించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున వారిలో సమగ్ర అభివృద్ధి కలిగే విధంగా బోధన కొనసాగించాలని సూచించారు. రేపటి తరాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. అనంతరం శిక్షణా తరగతులను పరిశీలించి, డిఆర్పీల డెమోలను వీక్షించారు. కడప జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి రమాదేవి మాట్లాడుతూ, పిల్లలు సెల్ ఫోన్లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించాలని తెలిపారు. పిల్లలతో తల్లిదండ్రులు సమయం గడపడం ద్వారా మానవ సంబంధాలు మెరుగుపడతాయని, ఈ విషయాలన్నీ అంగన్వాడీ టీచర్ల ద్వారా తల్లిదండ్రులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్టర్నేట్ స్కూల్ కోఆర్డినేటర్ యు. వెంకట్రామయ్య గారు, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జనార్ధన్ గారు, అన్నమయ్య, కడప జిల్లాల ఖ్వాలు రాజా వెంకట వరలక్ష్మి, హరిప్రియ, చంద్ర ఓబుల రెడ్డి, రాణమ్మ, సుధా పరిమళ, హేమలత, ఎల్లప్ప, భాస్కర్ నాయక్, గురునాథ్ రెడ్డి, సునీత, భారతి మరియు ఐ్వాలు తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేట ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ త్రివేణి వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




ఓబులవారిపల్లి, మే 01, మనం న్యూస్: 140 వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలలో ఏపీఎండీసీ మరియు త్రివేణి సంస్థలో పనిచేయు కార్మికులు ఏపిఎండిసి త్రివేణి సంస్థలలొ ఎర్రటి తోరణాలతో అలంకరించి ఎరుపు మయం చేసి స్వీట్లు పంచుకోని పండగ నిర్వహించుకోవడం జరిగినది. ఎందరో అమర జీవుల పోరాటాలతో త్యాగాలతో రక్తాలు అర్పించి ఏర్పడ్డ రోజుని మేడే గా నిర్వహించుకుంటున్నాము. మేడేని స్ఫూర్తిగా తీసుకొని కార్మికుల హక్కుల చట్టాల సంరక్షణలో మా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి అనుబంధ సంఘాలు ముందుంటాయని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోకూరు మురళి, గంగాధర్, గురసాల దినేష్, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హరి, మణికంఠ, వాసు, నాగార్జున, నరసింహులు, వెంకటేష్, భానుప్రకాష్, బాలు, మనోజ్, మణికంఠ, సాయి, వెంకట కిషోర్, భవదీస్, సురేష్ ,జిలాని, విజయ్, త్రివేణి కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు నాగరాజ్, కార్యదర్శి వెంకటరమణ, కే.సుబ్రహ్మణ్యం, వై. సుబ్రహ్మణ్యం, బాలు కార్మికులు పాల్గొన్నారు

## ముందస్తు పన్ను చెల్లించండి

### 5% రాయితీ పొందండి



పుల్లంపేట మే 1 మనం న్యూస్: పుల్లంపేట మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీ గ్రామ ప్రజలు, వ్యాపార సంస్థల యజమానులకు పంచాయతీరాజ్ శాఖ శుభవార్త అందించింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను మే 1 నుండి మే 31వ తేదీ లోపు చెల్లించిన వారికి5శాతం రాయితీ కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు ఇప్పటికే ఇంటి పన్ను డిమాండ్ నోటీసులు యజమానుల మొబైల్ నంబర్లకు పంపించబడినట్లు పేర్కొన్నారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా సులభంగా పన్నులు చెల్లించి ఈ రాయితీని పొందవచ్చని సూచించారు.
మే 31 తర్వాత ఈ రాయితీ వర్తించదని పుల్లంపేట డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.
ఆన్‌లైన్ ద్వారా పన్ను చెల్లించలేని వారు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు లేదా పంచాయతీ అభివృద్ధి అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పరిమిత కాల అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# ప్రొద్దుటూరు మే డే సందర్భంగా ఏఐజి స్టీల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ కార్మికులను ఘన సన్మానం






ప్రొద్దుటూరు మే 01 మనం న్యూస్ : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షేక్ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ వి.ఎస్.ముక్తియార్ అల్యూమినియం, గ్లాస్, ఐరన్ (ఏఐజీ) అండ్ స్టీల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ రోడ్డు, విజయకుమార్ సర్కిల్, టిబి రోడ్డు, రాజీవ్ సర్కిల్, శివాలయం సర్కిల్ మీదుగా మైదుకూరు రోడ్డు మీదుగా నజీరుల్లాషా షాదీఖానా వరకు బైక్ ర్యాలీ, ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాదీఖానా లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముక్తియార్ మాట్లాడుతూ ఏఐజీ అండ్ స్టీల్ అసోసియేషన్ పేరుతో నాలుగు రంగాల కార్మికులు ఏకత్రాటి పైకి రావడం సంతోషకరమన్నారు. అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా వుండి సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు, ప్రభుత్వం అందించే సదుపాయాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్మికులు లేనిదే సమాజ మనుగడ సాగదన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందినపుడే వారు సంతోషంగా వుంటారన్నారు. ప్రతి కార్మికుడు భీమా చేయించుకొని కుటుంబానికి భరోసాగా నిలవాలని సూచించారు. అనంతరం టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా మాట్లాడుతూ గతంలో చికాగోలో 14 నుండి 16 గంటల పాటు కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకునే వారని, ఈ నేపథ్యంలో వారు 8 గంటల పని దినాల కోసం పోరాడి విజయం సాధించారని వివరించారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్య ఎంతో అవసరమని, ప్రస్తుతం మిషనరీ ఎక్కువగా వినియోగిస్తున్నారని, కానీ మిషనరీ ని కూడా మనిషే నడపాలని గుర్తు చేశారు. కార్మికులు వున్న దేశాలే ఎక్కువగా అభివృద్ధి చెందుతాయని వివరించారు. విద్య, కార్మికుల శ్రమతో చైనా ప్రస్తుతం ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. అనంతరం పలువురు కార్మికులను సన్మానించారు. ప్రమాదవశాత్తు పనిచేస్తూ మరణించిన కార్మికుని కుటుంబానికి తోటి కార్మికులు 10000 రూపాయల సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు ఖలీల్, టిడిపి నాయకులు షఫీ అహ్మద్, షబ్బీర్ అహ్మద్, ఏఐజీ అండ్ స్టీల్ అసోసియేషన్ అధ్యక్షులు దస్తగిరి, గౌరవాధ్యక్షులు మహమ్మద్ రఫీ పఠాన్, ఉపాధ్యక్షులు కురువేటి ఉదయ్ కుమార్, షేక్ వలి భాష, కార్యదర్శి మాలేపాటి వెంకట శ్రీహరి, సహాయ కార్యదర్శి షేక్ షామీర్, కోశాధికారి పఠాన్ ఫర్హాద్ అహ్మద్ మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# 'మేడే స్ఫూర్తితో కార్మికులు మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధంకండి'





చిట్వేలి మే1మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలీ స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 140వ మేడే ను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదరాజు గంగాధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిట్వేలీలోని గరుగుపల్లి రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో కార్మికులతో కలిసి జండా ఆవిష్కరణ చేశారు. తదుపరి మాట్లాడుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నూతన లేబర్ కోడు రద్దు చేయాలని పెంచిన పని గంటల విధానాన్ని తగ్గించాలని కార్మికులు ఉవ్వెత్తున ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. స్వాతంత్రానికి పూర్వం ఎఐటియుసి పోరాడి సాధించిన కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా కుదించి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని అమలు అయిన రోజే మేడే అని వారు అన్నారు 140 సంవత్సరాల క్రితం చికాగోనగరంలో కార్మికులు 8.గంటల పని విధానం కోసం 8.గంటల విశ్రాంతి కోసం ఉవ్వెత్తున ఉద్యమించారు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు చేయకుండా పోలీసులు కార్మికులపై కాల్పులు జరపగా కార్మికుల యొక్క రక్తం ఏరులై పారింది ఆ రక్తతర్పణంలో కార్మికుడు తెల్ల గుడ్డను ఆ రక్తంలో తడిపినటువంటి జెండానే ఎర్రజెండా అని ప్రపంచానికి పోరాటానికి దిక్సూచిగా మారిందని వారు అన్నారు అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం వల్ల ప్రపంచవ్యాప్తంగా మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు కార్మికుల ప్రాణ త్యాగాలు వృధా కాకుండా పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలలోని ప్రైవేటీకరణ చేయరాదు కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులని పర్మినెంట్ చేయాలని నూతనంగా ప్రకటించిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని వారు పేర్కొన్నారు ఈ మేడే కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల నాయకులు తిప్పన ప్రసాద్ ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు సుబ్రమణ్యం, రమణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ఈ బైక్స్ కీలకం - బ్రిగేడర్‌ను ఆవిష్కరించిన సీఐలు




చిట్వేలి మే 1 మనం న్యూస్ ప్రతినిధి: రోజురోజుకూ పెరుగుతున్న వాహన కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ఓజోన్ పొరపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని రైల్వే కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, కడప జిల్లా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిట్వేలి ఎస్సై వినోద్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారిందని వారు అభిప్రాయపడ్డారు. తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని చిట్వేలిలో శ్రీ సద్గురు ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన బ్రిగేడర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ మోడల్‌ను వారు శుక్రవారం ఆవిష్కరించారు. ఇప్పటివరకు మార్కెట్‌లో ఎక్కువగా స్కూటీ మోడళ్లు మాత్రమే అందుబాటులో ఉండగా, ఇప్పుడు మోటార్‌సైకిల్ మోడల్ రావడం యువతలో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, ఇంధన సంక్షోభం కారణంగా డీజిల్, పెట్రోల్ ధరలు సామాన్యులకు భారంగా మారాయని అన్నారు. ఇలాంటి సమయంలో ఎలక్ట్రిక్ బైక్‌లు ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలిగించే ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నా యని వివరించారు. పెట్రోల్ వినియోగం తగ్గడం ద్వారా వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగమే ప్రధాన ధోరణిగా మారే అవకాశముందని అభిప్రాయపడ్డారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇలాంటి ఆధునిక వాహనాలను ప్రజలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా శ్రీ సద్గురు ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఈ బైక్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ మేనేజింగ్ పార్ట్నర్లు గోపి దేశి ప్రసాద్, భాను ప్రకాష్ చౌదరి, పిడుగు గోపాల బాల నాగేంద్ర ప్రసాద్‌లను అధికారులు అభినందించారు. పర్యావరణ హిత వాహనాల ప్రోత్సాహంలో సంస్థ చేస్తున్న కృషికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

## రాజంపేటలో ఘనంగా మే డే



రాజంపేట మనం న్యూస్ మే 1
రాజంపేట సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ ఏర్పడతది జండా ఆవిష్కరణ రాజంపేట మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్ ఎలక్ట్రిసిటీ వర్క సీనియర్ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మార్కెట్ ఆమాలి సెంటర్లో ఆరు సెంటర్లో జండా ఆవిష్కరణ జరిగినది కార్మిక చట్టాలను కాల రక్షణ ప్రభుత్వాలు నశించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ లక్ష్మీదేవి ప్రసాద్ ఓబయ్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈశ్వరమ్మ విజయ శివరంజని అమరావతి సీనియర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు



## ప్రొద్దుటూరు బొల్లవరం మున్సిపాలిటీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు అధికారులు లంచం డిమాండ్

### వైసీపీ మాజీ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి

ప్రొద్దుటూరు మే 01 మనం న్యూస్ : ప్రొద్దుటూరు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి శుక్రవారం స్థానిక ఇస్లాంపురం వీధిలోని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లవరం మున్సిపల్ ఫ్లాట్లను వేలం పాట ద్వారా దక్కించుకున్న దాదాపు 10 మంది లబ్ధిదారులు వేలంలో కొంత సొమ్ము చెల్లించి, మిగిలినది చెల్లించకుండా జాప్యం చేసిన కారణంగా మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి వారికి మిగిలిన మొత్తం చెల్లించాలని నోటీసు పంపడంతో వారు వడ్డీ మినహాయింపు చేస్తే చెల్లిస్తామని తెలపగా, కోర్టును ఆశ్రయించగా, కోర్టు వడ్డీతో సహా చెల్లించాలని తీర్పు ఇచ్చిందని వివరించారు. కాగా వారు కోర్టు తీర్పు ప్రకారం డబ్బు చెల్లించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయించాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి మాత్రం ఒక్కో ప్లాటుకు దాదాపు 4 లక్షల రూపాయలు ఇస్తే చేస్తానని తెలిపారని, లబ్ధిదారులు మూడున్నర లక్షలు ఇస్తామన్నా ఆయన వినకపోగా చాలవరకు లబ్ధిదారులు ఆయనకు డబ్బు అప్పగించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రతిరోజు మున్సిపల్ కార్యాలయంలోనే వుండే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఉద్యోగులు 5 – 10 నిమిషాలు విధులకు ఆలస్యంగా వస్తేనే గైర్హాజరు నమోదు చేసే ఎమ్మెల్యే కమిషనర్ ఇంతచేస్తున్నా తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం లో న్యాయంగా పని చేసిన కాంట్రాక్టర్లపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయించి, బిల్లులు రాకుండ చేసిన ఎమ్మెల్యే, ఇంత అవినీతికి పాల్పడిన కమిషనర్ పై ఎందుకు విజిలెన్స్ ఎంక్వైరీ వేయించరని ప్రశ్నించారు. ఈ విషయమై తాము ఎంపి, మాజీ ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ ఛైర్మన్ లెటర్ హెడ్ ల ద్వారా సిడిఎంఏ కు ఫిర్యాదు చేయనున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కసిరెడ్డి మహేశ్వర రెడ్డి, యువ నాయకులు మోడం సందీప్ పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మానవతా చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో అన్నదానం



చిట్వేలి మే1 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి గ్రామానికి చెందిన పగడాల సుధామణి 51వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక శివాలయం ఆవరణలో అనాధలకు, యాచకులకు, పారిశుద్ధ్య కార్మికులకు వారి కుమారులు పగడాల శివశంకర్, పగడాల గణేష్, పగడాల భరత్, ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజుల నాడు, పెళ్లిరోజు నాడు, పలు శుభకార్యాల రోజున పేద ప్రజలను ఆదుకునే విధంగా ప్రయత్నం చేయాలని, అలాగే ఒక పూట వారికి ఆహారం అందిస్తే మనకు ఎంతో సంతృప్తి ఇస్తుందని ఇలాగే ప్రతి ఒక్కరు వారి శుభకార్యాలు నాడు పేద ప్రజలకు ఆసరాగా నిలవాలని వారి కుమారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా ఛైర్మన్ సాయిరాం, అధ్యక్షులు కుంభగిరి ముని రావు, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, పలువురు మానవత సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



చిట్వేలి మే1 మనంన్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని తిమ్మయ్యగారిపల్లెలో 33/11 విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చిట్వేలి మండల ఈ జీవి చలపతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 9.గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కేవలం సింగిల్ ఫేస్ కరెంటు మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. మొత్తంగా కూడా విద్యుత్ సరఫరా ఆగిపోయే అవకాశం ఉందన్నారు. మండల ప్రజలు సహకరించాలని ఏఈ జీవి చలపతి కోరారు.





# అన్నం పరబ్రహ్మాం స్వరూపం

రాజుకుంట క్రాస్ ఆంజనేయస్వామి గుడి దగ్గర భారీ అన్నదాన కార్యక్రమం

ఆంజనేయస్వామి గుడి ఆవరణలో 4,000 వేల మందికి, నరసింహస్వామి పాదాల చెంత 2,500 మంది భక్తులతో అన్నదాన కార్యక్రమం విజయవంతం

చిట్వేలి మే1 మనం న్యూస్ ప్రతినిధి: మండలం పరిధిలోని రాపూర్ రోడ్డు పెంచల నరసింహ స్వామి తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట కోడూరు ప్రాంతాల ప్రజలు చిట్వేలి మీదుగా పెంచల కొనకు వేలాది మంది భక్తులు వెళుతుంటారు శుక్రవారం భక్తులు తిరుగు ప్రయాణంలో వారు వచ్చేటప్పుడు అన్నదానం చేయాలని సంకల్పంతో పెంచల నరసింహ స్వామి పాదాల దగ్గర వెంకటరాచపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. వేలాది మంది భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఇక్కడ బయట ప్రాంతాల నుంచి అనేకమంది కూడా తమ విరాళాల రూపంలో అన్నదానానికి సహకరించారు. అలాగే రాజుకుంట క్రాస్ రోడ్డు వద్ద వెలసి ఉన్న ఆంజనేయస్వామి గుడి దగ్గర తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, రాజుకుంట మాజీ సర్పంచ్ యువనేత రాజుకుంట నరసింహ, జనసేన నాయకులు, రాజుకుంట ఎంపీటీసీ నానబాల నాగార్జున ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వీరు ప్రతి సంవత్సరము వేలాది మంది భక్తులకు తిరుణాల మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున దాదాపు 4,000 వేల మందికి పైగా భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజుకుంట ప్రజలు, యువత, అనుంపల్లి యువత పెద్ద ఎత్తున పాల్గొని వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటం చాలా అవసరం: సిఐటియు పిలుపు






చిట్వేలి మే1 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మేడే జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ యాదురూరి సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిట్వేలి ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, కార్మికుల హక్కులు, పోరాటాలు త్యాగాలను స్మరించుకునే రోజు అని అన్నారు. 1886లో షికాగోలో ఎనిమిది గంటల అను దినం కోసం కార్మికులు చేసిన పోరాటాల స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే ఐక్యతతో పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక చట్టాలు బలపరిచే చర్యలు జరుగుతున్నాయని 8.గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం నాయకులు పందికాళ్ళ మణి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు ఓబిలి పెంచలయ్య, వీఆర్ఏలు, అంగన్వాడి సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన ముక్కా రూపానంద రెడ్డి

మే డే సందర్భంగా శ్రామికులకు కూటమి ప్రభుత్వం హామీ

శ్రామికులు పనిచేసే ప్రదేశం వద్ద ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే 50 వేల నుండి 5 లక్షల వరకు ప్రమాద బీమా పెంపు.

ఓబులవారిపల్లి, మే 01, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ శ్రామికులకు, కర్షకులకు, ఉపాధి హామీ శ్రామికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ు కూడా ఛైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మేడే దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. మేడే దినోత్సవం సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేటలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ శ్రామికులతో కలిసి కేక్ కట్ చేసి శ్రామికులకు పంచి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే కార్మిక రంగంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తమ కుటుంబ పోషణ కొరకు నిత్య శ్రామికులగా శ్రమిస్తూ ముందుకు కొనసాగుతున్న కార్మిక లోకానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మేడే దినోత్సవ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్యంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎంజిఆర్ఎన్ఇఎస్ ఉపాధి హామీ శ్రామికులకు గౌరవం



కల్పించే దిశగా, “కూలీలు” అనే పదాన్ని “శ్రామికులు”గా మార్పు చేయడం, వారి కుటుంబాలకు భరోసా కల్పించేలా పరిహార మొత్తాన్ని పెంచడం వంటి చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టింది. కార్మికులు, శ్రామికుల భద్రత మరియు సంక్షేమం కోసం ఎల్లవేళలా కట్టుబడి కృషి చేస్తామని తెలియజేస్తూ, ప్రతి కార్మికునికి, శ్రామికునికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కల్లా చలపతి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.